# మహిళలు స్వశక్తిగా ఎదగాలి

- కలెక్టర్ విజయేందిర బోయి
- మూసాపేటలో ప్రభుత్వస్థలం పరిశీలన



ప్రభుత్వ భూమిని పరిశీలిస్తున్న కలెక్టర్ విజయేందిర బోయి

మూసాపేట, జూలై 26 : మహిళలు స్వయంఉపాధి వైపు అడుగులు వేస్తూ స్వశక్తిగా ఆర్థికంగా ఎదిగి అన్నీరంగాల్లో రాణించాలని కలెక్టర్ విజయేందిర బోయి సూచించారు. శుక్రవారం కలెక్టర్ మూసాపేటలో 483 సర్వే నెంబరులోని ప్రభుత్వభూమిని పరిశీలించారు. అందులో విద్యుత్ సబ్‌స్టేషన్, రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణాలకు స్థలపరిశీలన చేస్తూ తాసీల్దార్ బ్రహ్మంగౌడ్‌తో ఆరాతీశారు. అందుకు సంబంధించిన రికార్డులు పరిశీలించారు. అదేవిధంగా రామస్వామి గుట్టపై వెలసిన అతీ పురాతనమైన రామలింగేశ్వరస్వామి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. అదేవిధంగా మూసాపేట ఆదర్శ సెంటర్‌లో మహిళా క్యాంటిన్ ఏర్పాటుకు పరిశీలించారు. కార్యక్రమాల్లో డీఆర్‌డీవో నర్సింహులు, డీపీఎం నాగమల్లిక, ఎంపీడీవోలు కృష్ణయ్య, శ్రీనివాసు లు, ఎంపీవోలు సుధీర్‌కుమార్, చారిలు పాల్గొన్నారు.

### పూర్వప్రాథమిక పాఠశాలలుగా అంగన్‌వాడీ కేంద్రాలు

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, జూలై 26 : అంగన్‌వాడీ కేంద్రాలు ఇక నుంచి పూర్వ ప్రాథమిక పాఠశాలలుగా పిలువబడతాయని కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులు, సీడీపీవోలు, సూపర్‌వైజర్లు, సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం జిల్లా పరిశ్రమల మండలి పోత్రాహక మండలి సమావేశాన్ని శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా టీఎస్ ఐపాస్ ద్వారా పరిశ్రమల ఏర్పాటుకు చేసుకున్న దరఖాస్తులపై కలెక్టర్ సమీక్షించారు.

# పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

- అసిస్టెంట్ కలెక్టర్ గరీమా నరుల

ఊట్కూర్, జూలై26 : మహిళా సాధికారత లక్ష్యంగా ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న పథకాలను మహిళా సంఘాల సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని అసిస్టెంట్ కలెక్టర్ గరీమా నరుల అన్నారు. శుక్రవారం స్థానిక మహిళా సమాఖ్య కార్యాలయంలో ఐకేపీ ఏపీఎం నిర్మల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆమె హాజరై, మహిళల ఆర్థిక అభివృద్ధికి సూచనలు చేశారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు పొదుపు సం ఘాలు, స్త్రీ నిధి రుణాలతో ఏర్పాటు చేసుకున్న యూనిట్ల ద్వారా సాధించిన ఆర్థిక ప్ర గతిని వివరించారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ రాజేశ్వరి, అడిషనల్ డీఆర్‌డీఏ అంజయ్య పాల్గొన్నారు.

# సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన



వీరన్నపేటలో రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే యెన్నం

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ, జూలై 26: పట్టణంలోని 8, 14, 15వ వార్డుల పరిధిలో సీసీ రోడ్డు పనులకు మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్, ఆయా వార్డుల కౌన్సిలర్లు, స్థానిక నాయకులతో కలిసి శుక్రవారం శంకుస్థాపన చేశారు. పట్టణంలో అన్నిరకాల మౌలిక సదుపాయాలు కల్పిస్తామని ఎమ్మెల్యే చెప్పారు.

కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి , కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య తెలంగాణే లక్ష్యం



చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మక్తల్/ ఊట్కూర్, జూలై 26: ఆరోగ్య తెలంగాణగా రాష్ట్రాన్ని మార్చాలన్నదే సీఎం రేవంత్ రెడ్డి ప్రధాన లక్ష్యం అని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. శుక్రవా రం మక్తల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మక్తల్, మాగనూర్, కృష్ణ ఊట్కూర్ మండలాలకు చెందిన 48మంది లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గడ్డంపల్లి హనుమంతు, కాంగ్రెస్ నాయకులు గణేశ్, అశోక్ గౌడ్, తాయప్ప తదితరులు పాల్గొన్నారు.

**బహిరంగ ప్రకటన**

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Kashappa S/o Thimmappa, age 45 years, Occ: Business, R/o H.No.5-45, Nidjintha Village, Madddur mandal, Narayanpet Dist. **Applicant/ Borrower,** Smt. Chinna Kashamma W/o Kashappa, age 40 years, Occ: Business, R/o H.No.5-45, Nidjintha village, Maddur mandal, Narayanpet Dist. **Co-Borrowers/ Prop. Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఇల్లును తనఖా పెట్టుటకు అంగీకరించి నారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 3 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

**SCHEDULE OF THE PROPERTY**

The Residential House bearing No. 1-46, assessment No.43, constructed in residential plot admeasuring 264 Sq. Yrds., ground floor plinth area 384.25 SFT & Tin Roof area 348 SFT., situated at Nidjintha village of Maddur Mandal, Narayanpet Dist., which is bounded as under: **East:** CC Road, **West:** 4 Ft Seri & House of Dasari Balappa, , **North:** Open place of Mala Srinu, **South:** 4 Ft. Seri & House of K.Anusuja.

**MALLIKARJUN** B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

**బహిరంగ ప్రకటన**

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Neeli Shivakumar S/o Venkatesh, age 26 years, Occ: Business, R/o H.No.5-12, Azad Nagar, Damargidda Village & Mandal, Narayanpet Dist. **Applicant / Borrower / Prop. Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఇల్లును తనఖా పెట్టుటకు అంగీకరించి నారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 3 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

**SCHEDULE OF THE PROPERTY**

The Residential Open plot bearing No.60, constructed in residential plots admeasuring 133.33 Sq.Yrds., out of Sy.No.36 situated at Gurlapally sivar, Singaram village, Narayanpet Dist., which is bounded as under: **East:** 20" Road, **West:** Land of Chennappa, **North:** Plot No.59, **South:** Plot No. 61 & 62.

**MALLIKARJUN** B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

### మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలి

నారాయణపేట, జూలై 26: ప్రజలు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఏఎస్సై ఆంజనేయులు తెలిపారు. శుక్రవారం పట్టణంలోని నక్కరామయ్య కాలనీలో ప్రజలకు మత్తు పదార్థాల వలన అనర్థాలను కళాబృందం సభ్యులు మాటలు, పాటల ద్వారా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో లింగన్న, కల్యాణి పాల్గొన్నారు.

**నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్**

**డాక్యుమెంట్ పోయినది**

వుడుతల భాస్కర్ తండ్రి లేట్ జంగా రావు, వయస్సు: 53, నివాసము: ఇంటి నెం. 1-5-73/2/బి, న్యూటౌన్, మహబూబ్‌నగర్ జిల్లా గారి సర్వే నెం. 565/ఈ విస్తీర్ణం ఎ.0.30 గుంటలు (పాస్ బుక్ నం. టి01020011634, ఖాతా నెం.2663) పత్రాలు కలిగి ఉన్న అగ్రికల్చర్ ఆస్తికి సంపూర్ణ యజమాని, సాధారణ ప్రజలకు దీని ద్వారా తెలియజేయునది ఏమనగా. సర్వే నెం.565/ఈ, విస్తీర్ణం ఎ.0.30 గుంటలు (పాస్ బుక్ నం. టి01020011634, ఖాతా నెం.2663) ఒరిజినల్ డాక్యుమెంట్స్ నెం.1830/2021 వారం రోజుల క్రితం పోయినది. కావున ఎవరికైన దొరికినచో అట్టి ఒరిజినల్ డాక్యుమెంట్ కాపీలను ఈ క్రింది అడ్రస్‌కు పంపగలరు.

**వుడుతల భాస్కర్ తండ్రి లేట్ జంగా రావు, వయస్సు: 53, నివాసము: ఇంటి నెం.1-5-73/2/బి, న్యూటౌన్, మహబూబ్‌నగర్ జిల్లా గారి సెల్ నెం. 9346794570.**

**ప్రకటన**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**TOLET SHOPS**

★ Tolet Shops Near one town Police Station, Beside Apollo Pharmacy, Mahabubnagar. Contact: 9542300569.

NT-MBNR

To Book your Classified 4 lines Advt Rs. 200/- Only (B/W) Additional Line 50/- Only

For Advertisement Enquiry Please Contact...

9182777641
9182777654
9182777794

# ఇది రోడ్డేనా.. ఏం చేస్తున్నారు?

- అధికారులపై అదనపు కలెక్టర్ ఆగ్రహం
- పట్టించుకోవడం లేదంటూ మహిళల ఆవేదన



బండమీది పల్లెకు వెళ్లే మట్టి రోడ్డును పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ ప్రతాప్

మహ్మదాబాద్, జూలై 26: మండలంలోని చిన్నాయిపల్లి నుంచి బండమీదిపల్లె వరకు ఉన్న రోడ్డు పూర్తిగా బురదమయంగా మారడంతో అదనపు కలెక్టర్ శివేంద్ర ప్ర తాప్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బురదరోడ్డుపై ప్రజలు, వాహనాలు ఎలా రాకపోకలు సాగిస్తారని, ఇంత ఇబ్బందికరంగా ఉన్నప్పటికీ పట్టించుకోకుండా ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. తక్షణమే రోడ్డు మరమ్మతులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రోడ్డు దిగబడుతుండడం వల్ల 15రోజులుగా ఇక్కడి విద్యార్థులు పాఠశాలలకు వెళ్లడం లేదని గ్రామస్తులు తెలిపారు. మఠంలపల్లి వరకు బురదరోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు ఈ రోడ్డుపై ప్రతిరోజు తిరిగితే మా బాధ తెలుస్తుందని అధికారులను నిలదీశారు. అనంతరం ఎల్కిచెరువుతండా, బోరింగ్‌తండా, బొట్లగడ్డతండా, గువ్వనికుంటతాండా పాఠశాలలను సందర్శించారు. మూత పడడానికి కారణాలు ఏ మిటని అధికారులతో వివరాలు తెలుసుకున్నారు. పాఠశాలల్లో చే పట్టిన అభివృద్ధి పనులపై ఆరా తీశారు. అంతకుముందు తాసీల్దార్ కార్యాలయంలో ప్రజాపాలన దరఖాస్తులను పరిశీలించి, పెండింగ్ లేకుండా వెంటనే పరిష్కరించాలని చెప్పారు. జూనియర్ కళాశాలలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీడీవో దేవన్న, ఎంపీవో నరేందర్‌రెడ్డి, తాసీల్దార్, తిరుపతయ్య, పీఆర్ ఏఈ ముతిన్, వ్యవసాయ అధికారి ఫనిషా, ఏపీవో, గ్రామ కార్యదర్శి రాఘవేందర్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

### స్థలం కేటాయించాలి

మక్తల్, జూలై 26: వివిధ శాఖల్లో విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన రిటైర్డ్ ఎంప్లాయిస్ భవన నిర్మాణానికి మక్తల్‌లో 400 వందల గజాల స్థలాన్ని కేటాయించాలని కోరుతూ విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు శుక్రవారం ఎమ్మెల్యే శ్రీ హరిని కలిసి వినతిపత్రం సమర్పించారు.

### నాన్ టీచింగ్ సిబ్బందికి వైద్యపరీక్షలు

మక్తల్, జూలై 26: మక్తల్ పట్టణంలోని గురుకుల బాలికల పాఠశాలలో నాన్‌టీచింగ్ సిబ్బందికి శుక్రవారం వైద్యపరీక్షలు నిర్వహించినట్లు శ్రీధర్ తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు నాన్‌టీచింగ్ సిబ్బందికి వైద్యపరీక్షలు నిర్వహించామన్నారు.

### ఎంఈవోగా గోపాల్ నాయక్

మక్తల్, జూలై 26: మక్తల్ మండలం ఇన్చార్జ్ విద్యాధికారిగా శుక్రవారం గోపాల్ నాయక్ బాధ్యతలు స్వీకరించారు. మహబూబ్‌నగర్ జిల్లా హన్వాడ నుంచి మక్తల్, మాగనూర్, ఊట్కూరు, నర్వ, కృష్ణ మండలాలకు ఇన్చార్జిగా ఎంఈవోగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేశారు.

### దరఖాస్తుల ఆహ్వానం

నారాయణపేట టౌన్, జూలై 26: హైదరాబాద్ లోని హైటెక్ సిటీ సెంటర్‌లో సర్టిఫికెట్ ప్రోగ్రాం ఇన్ కన్‌స్ట్రక్షన్ సేఫ్టీ కోర్సులో చేరేందుకు ఇంజినీరింగ్ పూ ర్తి చేసుకున్న ఎస్సీ అభ్యర్థులచే దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అబ్దుల్ ఖలీల్ శు క్రవారం ప్రకటనలో తెలిపారు. ఆరు నెలల పాటు కోర్సు వ్యవధి ఉంటుందని, ఉచిత భోజన వసతి క ల్పించడంతో పాటు కోర్సు పూర్తయ్యాక సర్టిఫికెట్‌తో ఉద్యోగం కల్పిస్తామని తెలిపారు. ఈనెల 30లోపు ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయంలో సంప్రదించాలని, వివరాలకు 6304684819 నంబర్‌ను సంప్రదించాలని పేర్కొన్నారు.

### నూతన తాసీల్దార్‌కు సన్మానం



తాసీల్దార్‌లను సన్మానిస్తున్న ప్రజా ప్రతినిధులు

నారాయణపేటరూరల్, జూలై26: మండల నూతన తాసీల్దార్‌గా అమరెందర్‌కృష్ణ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. వికారాబాద్ కలెక్టరేట్ ఏవోగా పనిచేస్తూ బదిలీపై వచ్చారు. ప్రస్తుతం పేట తాసీల్దా ర్ రాణాప్రతాప్‌సింగ్ హైదరాబాద్‌కు బదిలీ అయ్యారు. డీటీగా విధులు నిర్వహించిన నారాయణ నాగర్‌కర్నూల్‌కు బదిలీఅయ్యారు. వీరిని పేట మాజీ ఎంపీపీ అమ్మకోళ్ళ శ్రీనివాస్‌రెడ్డి పూలమాల, శాలువాలతో ఘనంగా సన్మానించారు.

### ఇన్నోవేటర్ పోస్టర్ ఆవిష్కరణ

నారాయణపేటరూరల్, జూలై26: పేట మండల పరిధిలోని జాజాపూర్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఇంటింటా ఇన్నోవేటర్ 2024 పోస్టర్‌ను ఇన్చార్జి హెచ్‌ఎం విజయ, 6వ ఎడిషన్‌ను సైన్స్ అధికారి భానుప్రకాశ్ విడుదల చేశారు. ఇన్నోవేటర్ కోఆర్డినేటర్ ఆనంద్ పాల్గొన్నారు.

### ఘనంగా బోనాల పండగ

మహ్మదాబాద్, జూలై 26: ఆషాఢమాసం చివరి శుక్రవారం కావడంతో పలుగ్రామాల్లో పోచమ్మ, ఎల్లమ్మ బోనాల పండగను ఘనంగా నిర్వహించారు. మండలంలో పోచమ్మ, ఎల్లమ్మ ఆలయంలో గ్రామస్తులు ఉదయం నుంచి అమ్మవారికి పూజలు చేసి, నైవేద్యం సమర్పించారు.

### ఇసుక ట్రాక్టర్ పట్టివేత: కేసు నమోదు

బాలానగర్, జూలై 26: రాజాపూర్ శివారులోని దుందుభీ వాగులోంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ఓ ట్రాక్టర్‌ను శుక్రవారం పట్టుకున్నట్లు ఎస్సై కె. రవి తెలిపారు. రాయపల్లిలో నివాసం ఉంటున్న కోయిల్‌కొండ మండలం దమ్మాయిపల్లికి చెందిన బోయశరత్‌కుమార్ రాయపల్లిశివారులోని వాగులో ఇసుకను ఫిల్టర్ చేస్తుండగా పట్టుకుని, కేసు నమోదు చేశామని, ట్రాక్టర్‌ను స్టేషన్‌కు తరలించామన్నారు.

### ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, జూలై 26: రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు అర్హులైన వారు సంబంధిత పర్యవేక్షణ అధికారుల ద్వారా ఆగస్టు 5వ తేదీలోపు ప్రతిపాదనలు డీఈవో కార్యాలయంలో అందజేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ పేర్కొన్నారు.

### గణితంపై అవగాహనతోనే అవకాశాలు

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, జూలై 26 : పోటీ పరీక్షల్లో నెగ్గాలంటే గణితంపై అవగాహన తప్పనిసరి అని పీయూ రిజిస్ట్రార్ డా.మధుసూదన్ రెడ్డి అన్నారు. శుక్రవారం పీజీ కళాశాలలో సెకండ్ ఇయర్ విద్యార్థులకు ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో ఆయన మాట్లాడారు.

# కార్గిల్ యుద్ధవీరుల త్యాగాలను మరవొద్దు



పాలమూరులో కొవ్వత్తులతో నివాళి అర్పిస్తున్న మాజీ సైనికులు

మహబూబ్‌నగర్/పాలమూరు జూలై 26: కార్గిల్ యుద్ధంలో దేశం కోసం ప్రాణాలర్పించిన సైనికులకు కొవ్వొత్తులతో ఘనంగా నివాళులర్పించారు. మహబూబ్‌నగర్‌లోలోని తెలంగాణ చౌరస్తాలో మాజీ సైనికులు క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి, జి.నాగేశ్వర్, ఎన్ రాములు. పాల్గొన్నారు.జయప్రకాశ్ నారాయణ్ ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం కార్గిల్ విజయోత్సవ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

**జడ్చర్లలో..**

జడ్చర్ల, జూలై 26 : కార్గిల్ యుద్ధ అమరవీరుల త్యాగాలను మరవద్దని బీజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గణేష్‌కుండె అన్నారు. శుక్రవారం మాదవీయంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్గిల్ యుద్ధవీరులకు నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, పద్మజారెడ్డి, తిరుపతి ఉన్నారు. మాజీ సైనికుల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అలాగే ఉమెన్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలోనూ నిర్వహించారు.

**ఊట్కూర్‌లో..**

ఊట్కూర్, జూలై 26 : కార్గిల్ దివస్‌ను శుక్రవారం చౌరస్తాలో వీరజవాన్ల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బిజ్వారం ప్రాథమిక పాఠశాల విద్యార్థులు సాహస విన్యాసాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో హర్షవర్ధన్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, వసంతకుమార్ పాల్గొన్నారు.

**మక్తల్‌లో..**

మక్తల్, జూలై 26: మక్తల్ పట్టణంలోని సరస్వతి శిశుమందిర్ విద్యార్థులు పాఠశాలలో కార్గిల్ విజయ్ దివస్‌ను ఘనంగా నిర్వహించుకున్నారు. నిమిషం మౌనం పాటించారు.

**కార్గిల్ పోరాట సైనికుడికి సన్మానం**

మూసాపేట, జూలై 26 : కార్గిల్ యుద్ధంలో పాల్గొన్న నాటి సైనికుడిని శుక్రవారం ఘనంగా సన్మానించారు. కార్గిల్ విజయ్ దివాస్ సందర్భంగా శుక్రవారం వేముల జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న నిరంజన్‌రావును హెచ్‌ఎం రాజేశ్వర్, అధ్యాపకులు, విద్యార్థులతో పాటు కలిసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సత్యశీలారెడ్డి, పాల్గొన్నారు.

**పేటలో కాగడాల ర్యాలీ**

నారాయణపేట టౌన్, జూలై 26: దేశంలోని దేశ ద్రోహులను వెల్లగొట్టేందుకు కంకణం కట్టుకోవాలని బీజేపీ రాష్ట్ర నాయకులు నాగూరావు నామాజీ పిలుపునిచ్చారు. శుక్రవారం రాత్రి బీజేపీ యువమోర్చా ఆధ్వర్యంలో పట్టణంలోని చౌక్ బజార్ నుంచి వీరసావర్కర్ చౌరస్తా వరకు కాగడాల ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు.



పేటలో కాగడాల ర్యాలీలో పాల్గొన్న దృశ్యం



జడ్చర్లలో నివాళులర్పిస్తున్న మాజీ సైనికులు

# ఆయిల్‌పాం సాగుతో అధికలాభాలు



ఆయిల్ పాం తోటను పరిశీలిస్తున్న కలెక్టర్ సిక్తాపట్నాయక్

మరికల్, జూలై 26: రైతులు ఒకే రకమైన పంటలు పండించకుండా తక్కువ పెట్టుబడి తో ఎక్కువ లాభాలు వచ్చే ఆయిల్‌పాం సాగుపై జిల్లాలోని సన్నాకారు, చిన్నకారు రైతులు దృష్టి సారించాలని నారాయణపేట కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని కన్మనూర్‌లో ఏర్పాటు చేసిన ఆయిల్ పాం నర్సరీని, మండల కేంద్రానికి చెందిన గౌని మోహన్ రెడ్డి తోటను పరిశీలించారు. రైతులకు కార్యక్రమంలో ఉద్యానవన శాఖ అధికారి మోయిన్ పాల్గొన్నారు.

**విద్యార్థులను అభినందన**

ధన్వాడ, జూలై 26: జాతీయ స్థాయి రెజ్లింగ్ పోటీల్లో ధన్వాడ కేజీబీవీ విద్యార్థులు ప్రతిభ కనబర్చి 8బంగారు, 7 రజత, 5 కాంస్య పతకాలు సాధించడంతో శుక్రవారం ధన్వాడ కేజీబీవీని సందర్శించిన కలెక్టర్ విద్యార్థులను అభినందించారు.

### జాతీయ బృందగాన పోటీలు

పాలమూరు, జూలై 26 : విద్యార్థులకు ఆగస్టు చివరివరకు జాతీయబృందగాన పోటీలు నిర్వహించనున్నట్లు రాష్ట్ర సలహాదారు పాండురంగం తెలిపారు. శుక్రవారం మాట్లాడుతూ ఆసక్తిగల వారు 9849340276ను సంప్రదించాలని

### స్థానిక సంస్థలో సత్తాచాటాలి

మరికల్, జూలై 26: బీజేపీ రానున్న స్థానికసంస్థల ఎన్నికల్లో సత్తాచాటాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లయ్య, అధికార ప్రతినిధి నర్సన్‌గౌడ్ అన్నారు. మండలస్థాయి విస్తృత కార్యకర్తల సమావేశం నిర్వహించారు.

### సర్వతోముఖాభివృద్ధికి నాలుగు అంశాలు

మహబూబ్‌నగర్‌విద్యావిభాగం, జూలై 26 : విద్యార్థిదశలో సర్వతోముఖాభివృద్ధికి కంటెంట్, కమిట్‌మెంట్, కమ్యూనికేషన్స్, కన్సిస్టెన్సీ ఈ నాలుగు అంశాలు కీలకమని ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్ అన్నారు.

### నేడు జాతీయ సదస్సు

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, జూలై 26 : జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళ డిగ్రీ, పీజీ కళాశాలలో ఈ నెల 27న శనివారం జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపల్ డా.ఎం.విజయ్‌కుమార్ తెలిపారు.

# ఖైదీలకు లోక్ అదాలత్ సేవలు

- జైలును సందర్శించిన జిల్లా కార్యదర్శి ఇందిరా



జైలును సందర్శిస్తున్న జిల్లా కార్యదర్శి ఇందిరా

మహబూబ్‌నగర్, జూలై 26: జిల్లా జైలులో ఉన్న ఖైదీలకు అందిస్తున్న వసతులపై జిల్లా న్యాయసేవాధికార సంస్థ, ఇన్‌చార్జి జిల్లా కార్యదర్శి డి. ఇందిరా జైలును సందర్శించారు. శుక్రవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని వన్ టౌన్ సమీపంలో గల జిల్లా జైలుకు ఆకస్మికంగా సందర్శించారు. ఖైదీలకు వారి కేసులలో అడ్వకేట్స్‌ను పెట్టుకునే ఆర్థిక స్తోమత లేదంటే లోక్ అదాలత్ ద్వారా ఉచితంగా లీగల్ ఎయిడ్ కౌన్సిల్‌ను నియమిస్తామన్నారు.

# హత్య కేసులో నిందితునికి యావజ్జీవ కారాగార శిక్ష

నారాయణపేట, జూలై 26: ఓ హత్య కేసులో నిందితుడికి యావజ్జీవ కారాగార శిక్షతో పాటు రూ.21వేల జరిమానా విధిస్తూ జిల్లా న్యాయమూర్తి అబ్దుల్ రఫీ శుక్రవారం తీర్పునిచ్చారు. వివరాల్లోకి వెళితే... ధన్వాడ మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన లక్ష్మారెడ్డి(39), అనంతయ్య అనే వ్యక్తికి రూ.లక్ష అప్పుగా ఇచ్చాడు. తీసుకున్న అప్పుకు వడ్డీ కలిపి రూ.లక్షా 40వేలు అయ్యింది. అప్పుగా ఇచ్చిన డబ్బులు తిరిగి ఇవ్వాలని లక్ష్మారెడ్డి, అనంతయ్యను పలుమార్లు అడిగాడు. డబ్బులు ఇస్తానని పొలం దగ్గరికి తీసుకెళ్లి నిందితుడు అనంతయ్య మద్యం తాగి, మత్తులో ఉన్న లక్ష్మారెడ్డిని కర్ర, రాయి, కొడవలితో కొట్టి చంపాడు. ఈ సంఘటనపై 5-2-2023న మృతుడు లక్ష్మారెడ్డి అన్న వెంకట్ రెడ్డి ధన్వాడ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ధన్వాడ ఎస్సై రమేశ్ కేసు నమోదు చేసుకోగా, అప్పటి సీఐ శ్రీకాంత్‌రెడ్డి విచారణ చేపట్టి కోర్టులో చార్జీషీటు దాఖలు చేశారు. మొత్తం 21మంది సాక్షుల వాదనలు విన్న జిల్లా న్యాయమూర్తి అబ్దుల్ రఫీ నిందితుడు అనంతయ్యకు యావజ్జీవ కారాగార శిక్ష, రూ.21వేల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. నిందితుడికి శిక్ష పడడంలో కృషి చేసిన ఎస్సై రమేశ్, సీఐ రాజేందర్‌రెడ్డి, కోర్టు లైజెనింగ్ ఆఫీసర్ శంకరయ్య, కోర్టు డ్యూటీ ఆఫీసర్ అరవింద్‌కుమార్, పీసీ ఆంజనేయులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆకుల బాలప్పను ఎస్పీ యోగేశ్ గౌతమ్ అభినందించారు. త్వరలో వారికి రివార్డులు ఇవ్వనున్నట్లు ఎస్పీ తెలిపారు.

# మేకపై చిరుత దాడి

ధన్వాడ, జూలై 26: ధన్వాడ మండలం మణిపూర్‌తండాకు చెందిన బావుసింగ్ మేకల మందపై శుక్రవారం చిరుత దాడి చేసినట్లు బాధితుడు తెలిపారు. చిరుత దాడి చేసిన విషయమై వెంటనే ఫారెస్టు అధికారులకు సమాచారం ఇవ్వడంతో బీట్ అధికారి మల్లేశ్, ఘటనా స్థలాన్ని పరిశీలించారు. చిరుత దాడిలో మేక మృతి చెందడంతో ప్రభుత్వ నుంచి నష్టపరిహారం అందిస్తామన్నారు. మందిపల్లి పాత,కొత్త తండా, మందిపల్లి గ్రామల రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

### డయల్ 100 కాల్స్‌కు స్పందించాలి

నారాయణపేట, జూలై 26: డయల్ 100 కాల్స్ పట్ల తక్షణమే స్పందించాలని డీజీపీ జితేందర్‌రెడ్డి ఆదేశించారు. శుక్రవారం పోలీసు కమిషనర్లకు, జిల్లాల ఎస్పీలకు డయల్ 100 కాల్స్ పనితీరుకు సంబంధించిన సమస్యలపై వీసీ ద్వారా సమీక్షించారు. ఈ వీసీలో ఎస్పీ యోగేశ్ గౌతమ్ పాల్గొన్నారు. డయల్ 100 కాల్స్ వచ్చే సమయంలో ఏర్పడే సమస్యలను తెలుసుకున్నారు. కాల్స్ పట్ల వేగవంతంగా స్పందించి బాధితులకు సహాయం అందజేయాలని, ఎస్‌హెచ్‌వోలు మానిటర్ చేయాలన్నారు. కార్యక్రమంలో డీఎస్పీ లింగయ్య, సీఐలు, ఎస్సైలు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

### మెరుగైన వైద్యసేవలందించాలి

నారాయణపేట, జూలై 26: వసతి గృహాలలో పనిచేస్తున్న నాలుగో తరగతి సిబ్బందికి మెరుగైన వైద్య సేవలు అందించాలని అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ సూచించారు. శుక్రవారం పట్టణంలోని సాంఘిక సంక్షేమశాఖ బాలికల వసతి గృహం(ఆనంద నిలయం)లో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఆయన సందర్శించారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌వో సౌభాగ్యలక్ష్మి, డీఆర్డీవో రాజేశ్వరి పాల్గొన్నారు.

### జడ్చర్ల ఎమ్మెల్యేను అభినందించిన సీఎం



విద్యార్థులకు బూట్లు అందిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి

జడ్చర్ల, జూలై 26: జడ్చర్ల నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో చదువుకుంటున్న పేద విద్యార్థులకు జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి తన సొంత నిధులతో రెండు జతల బూట్లను ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని సీఎం నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రేవంత్‌రెడ్డి బూట్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మహబూబ్‌నగర్ డీఈవో రవీందర్, నాగర్‌కర్నూల్ డీఈవో గోవిందరాజులు, జడ్చర్ల మండల ఎంఈవో మంజులాదేవి ఉన్నారు.

### మెరుగైన వైద్యం అందించేందుకు కృషి

- నారాయణపేట ఎమ్మెల్యే పర్ణికారెడ్డి

నారాయణపేట, జూలై 26: ప్రభుత్వ దవాఖానలో పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే పర్ణికారెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని డయాలసిస్ కేంద్రంలో అదనంగా ఏర్పాటు చేసిన ఐదు డయాలసిస్ యూనిట్లను ఆమె ప్రారంభించారు. అనంతరం చిల్డ్రన్ హాస్పిటల్‌ను పరిశీలించి సమస్యలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అనసూయ, కాంగ్రెస్ నాయకులు వేణుగోపాల్, హన్మంతు పాల్గొన్నారు.

### ఈత వనాలను విరివిగా పెంచాలి

- ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ విజయ్‌భాస్కర్‌రెడ్డి

నవాబ్‌పేట, జూలై 26: ఈత వనాలను విరివిగా పెంచాలని ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ విజయ్‌భాస్కర్‌రెడ్డి కోరారు. మండలంలోని కారుకొండలో అబ్కారీశాఖ ఆధ్వర్యంలో వనమహోత్సవంలో ఆయన హాజరై మొక్కలునాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ వీరారెడ్డి, ఎస్సై కరుణ శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

### 'ఆరోగ్యమిత్రలకు ఉద్యోగ భద్రత కల్పించాలి'

మహబూబ్‌నగర్, జూలై 26: రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకంలో 17ఏండ్ల నుంచి పనిచేస్తున్న మిత్రలకు ఉద్యోగ భద్రత కల్పించాలని మహబూబ్‌నగర్ జిల్లా ఆరోగ్య మిత్ర ఎంప్లాయిస్ యూనియన్ సభ్యులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ప్రభుత్వ జనరల్ దవాఖానలో ఆరోగ్య మిత్రల జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. సమావేశంలో జనరల్ సెక్రటరీ మురళి పాల్గొన్నారు.

### తీపి రేణిగుంటలో పడి వృద్ధురాలి మృతి

మహ్మదాబాద్, జూలై 26: మహ్మదాబాద్ తీపి రేణిగుంటలో పడి ఓ వృద్ధురాలు మృతి చెందిన ఘటన మండల కేంద్రంలో చోటుచేసుకున్నది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలు.. మండల కేంద్రంలో బీరప్ప గుడి ఎదురుగా తీపి రెణిగుంటలో వృద్ధురాలి మృతదేహాన్ని గుర్తించిన రైతులు పోలీసులకు, గ్రామస్తులకు సమాచారమిచ్చారు. ఈ మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతురాలి వద్ద లభించిన ఆధార్‌కార్డు ఆధారంగా నారాయణపేట జిల్లా కోస్గికి చెందిన మహిళగా గుర్తించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉందన్నారు.

### జేఎల్‌ఎంకు విద్యుత్‌షాక్

- మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలింపు

మూసాపేట(అడ్డాకుల), జూలై 26 : విద్యుత్ బిల్లులు చెల్లించడం లేదని విద్యుత్ కనెక్షన్ తొలగించడానికి వెళ్లిన జేఎల్‌ఎం విద్యుత్ షాక్‌కు గురైన సంఘటన శుక్రవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. అడ్డాకుల మండలంలోని సుంకరామయ్యపల్లి గ్రామానికి చెందిన మహేందర్ శాఖాపూర్ గ్రామంలో జేఎల్‌ఎంగా పనిచేస్తున్నాడు. అయితే శాఖాపూర్ గ్రామంలో ఇటుకలబట్టి తయారు చేసేందుకు షెడ్లుఏర్పాటు చేశారు. అక్కడ విద్యుత్ బిల్లులు కట్టకపోవడంతో బకాయి చెల్లించాలని మహేందర్ వారిని ఎన్నిసార్లు అడిగినా కట్టడం లేదని, అందుకు విద్యుత్ సరఫర నిలిపివేసేందుకు ఎల్‌సీ తీసుకోని విద్యుత్ స్థంభం ఎక్కినట్లు తెలిపారు. విద్యుత్ కనెక్షన్ తొలగించేందుకు దిమ్మెపైకి ఎక్కిన జేఎల్‌ఎంకు విద్యుత్‌షాక్ తగిలి కిందపడినట్లు తెలిపారు. దీంతో అతడికి బలమైన గాయాలయ్యాయి. అతన్ని తోటి సిబ్బంది జిల్లా కేంద్రంలోని ఎస్‌వీఎస్‌కు తరలించారు. అక్కడి వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం మహేందర్‌ను కుటుంబ సభ్యులు హైదరాబాద్‌కు తరలించినట్లు తెలిపారు. అయితే పూర్తి వివరాల తెలియాల్సి ఉంది.

### బడ్జెట్‌లో విద్యారంగానికి తీవ్ర న్యాయం

దేవరకద్ర, జూలై 26 : ప్రభుత్వం బడ్జెట్‌లో విద్యారంగానికి తీవ్రఅన్యాయం జరిగిందని పీడీఎస్‌యూ జిల్లా ప్రధానకార్యదర్శి సీతారామ్ ఆరోపించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల దగ్గర బడ్జెట్ పత్రాలను దగ్ధం చేశారు.

**నారాయణపేటలో**

నారాయణపేట టౌన్, జూలై 26: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో విద్యారంగం పట్ల వివక్ష చూపించిందని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు సాయికుమార్ అన్నారు. శుక్రవారం సత్యనారాయణ చౌరస్తా వద్ద పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు.

### ఊట్కూర్ తాసీల్దార్‌గా కల్యాణి

ఊట్కూర్, జూలై 26 : తాసీల్దార్‌గా కల్యాణి శు క్రవారం బాధ్యతలు స్వీకరించారు. కలెక్టరేట్ నుంచి బదిలీపై వచ్చారు. సీనియర్ అసిస్టెంట్ రాఘవేంద్రారెడ్డి, ఆర్ఐ శ్రావణ్, కార్యాలయ సిబ్బంది ఆమెకు స్వాగతంపలికారు. ఇక్కడ పని చేస్తున్న తాసీల్దార్‌మమత హైదరాబాద్‌కు బదిలీ అయ్యారు.